# ప్రజా సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం

• నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట: దుబ్బాకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, జనవరి 2 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని లక్ష్మాపురం, కొత్తగూడెం, మునిపంపుల దుబ్బాక గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన నిర్వహించారు. దుబ్బాక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మా ట్లాడారు. ఆరు గ్యారంటీల హామీని 100రోజుల్లో అమలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్‌మోహన్,తాసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచులు నీల జయలక్ష్మి, ఉప్పు ప్రకాశ్, చిల్లర కైలాసం, యాదాసు కవిత, గుత్తా నర్సిరెడ్డి, ఎంపీటీసీలు మదూరి జ్యోతి, గాదె పారిజాత, ఎండి రేహాన్, నాయకులు జింకల ప్రభాకర్, గంగుల రాజిరెడ్డి, బత్తుల కృష్ణగౌడ్, రమేశ్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లి, చౌడంపల్లి, చిట్యాల మండలంవట్టిమర్తి గ్రామాల్లో జరిగిన ప్రజాపాలనలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ స్పెషల్ అధికారి కోటేశ్వరరావు, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, కమిషనర్ రాందుర్గారెడ్డి, ఎంపీపీలు బచ్చుపల్లి శ్రీదేవి, జిల్లా ముత్తి లింగయ్య, తాసీల్దార్లు స్వప్న, గుగులోతు ప్రసాద్ నా యక్, పద్మ, లాల్‌బహదూర్, ఎంపీడీఓ దీన్ దయాళ్, పోరెళ్ల సునీత, లాజర్, యాదగిరి, జలందర్, ఎంపీఓ మహ్మద్ అథర్ పర్వేజ్, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు రావుల విద్యాసాగర్ పాల్గొన్నారు.

## మునుకుంట్లలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



మునుకుంట్లలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కట్టంగూర్, జనవరి 2 మండలంలోని మునుకుంట్ల గ్రామపరిధిలోని కుమ్మరిగూడెంలో రూ.4లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ జెల్లి ముత్తి లింగయ్య అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు అధిక ప్రాధాన్యమిస్తున్న తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోరెళ్ల సునీత, సర్పంచ్ గడుసు అనితాసుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహా, ఏపీఓ కడెం రాంమోహన్, నాయకులు పెద్ది సుక్కయ్య, గడుసు శంకర్ రెడ్డి, రెడ్డిపల్లి సాగర్, ఎరుకు యాదగిరి, గట్టిగొర్ల సత్తయ్య, ఐతగోని నర్సింహ పాల్గొన్నారు.

## నేడు మహిళా టీచర్స్‌డేగా అధికారికంగా నిర్వహించాలి

నల్లగొండ రూరల్, జనవరి 2 : సావిత్రబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం ప్రభుత్వం మహిళా టీచర్స్‌డే గా గుర్తించి అధికారికంగా నిర్వహించాలని ఎంబీసీ సంఘాల సమితి జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వినతిని అందజేశారు. సీఎం కేసీఆర్ పోరాట యోధులకు తగిన గౌరవం, గుర్తింపు ఇచ్చి అనేక మంది జయంతులను అధికారికంగా నిర్వహించినట్లు గుర్తు చేశారు.

## నేడు చిట్యాల మండల సర్వసభ్య సమావేశం

చిట్యాల, జనవరి 2 : మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహిస్తున్న ఎంపీడీఓ లాజర్, ఎంపీపీ కొలను సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొంటారని సభ్యులు సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

## గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

కొండమల్లేపల్లి, జనవరి 2 : గురుకుల పాఠశాలల్లో వచ్చే ఎడాదికి ఐదో తరగతిలో చేర డానికి నిర్వహిం చే ప్రవేశ పరీక్షకు ఈ నెల 6లోగా స్థానిక ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సి పాల్ విజయలక్ష్మి తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువు తున్న విద్యార్థులు ఇందుకు అర్హులని, ఆసక్తి గల వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఎంపీఎల్ పై చర్యలు తీసుకోవాలి

చిట్యాల, జనవరి 2 : మండలంలోని వెలిమినేడు శివారులోని ఎంపీఎల్ కంపెనీ డస్ట్‌ను బొంగోని చెరువు శ్మశాన వాటికతోపాటు, పిట్టంపల్లి పరిసరాలలోని బావుల్లోనింపుతుందని ఆ కంపెనీపై చర్యలు తీసుకోవాలని వెలిమినేడు ఎంపీటీసీ దేశబోయిన స్వరూపానర్సింహ అధికారులను కోరారు. ఈ కంపెనీ వల్ల ఇప్పటికే పరిసర గ్రామాల్లోకాలుష్యం పెరిగిపోయిందని 19న విస్తరణ కోసం ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించవద్దని అన్నారు.

## పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలి

• ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

నల్లగొండ, జనవరి 2: సంప్రదాయ పంటలకు భిన్నంగా రైతులు పండ్లు, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం వ్యవసాయ, ఉద్యాన అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న పం టలను ప్రోత్సహించాలని నాబార్డ్ , రైతు ఉత్పత్తి సంఘాలతో పంటల మార్కెటింగ్, ప్రాసెసింగ్ యూనిట్ స్థాపనకు వ్యవసాయ, ఉద్యాన, నాబార్డ్, అనుబంధ శాఖల అధికారులతో చర్చించి తగు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని రైతులకు ఉపాధితో పాటు లాభాలు గడించేలా వ్యవసాయ, దాని అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. సెరికల్చర్, ఫిషరీస్ శా ఖల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమావేశంలో అధికారులు జిల్లాలో సాగుతున్న పంటలు వివరాలను కలెక్టర్ కు వివరించారు.సమావేశంలో డీఏఓ శ్రవణ్ కుమార్, హార్టికల్చర్ జేడీ సంగీతలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్, మత్స్యశాఖ అధికారి వెంకయ్య పాల్గొన్నారు.

### పథకాల అమలులో నిర్దిష్ట లక్ష్యంతో ఏర్పాటు చేసుకోవాలి

గ్రామీణ ప్రాంతాల్లో పథకాల అమల్లో నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. మంగళవార కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పనపై దృష్టి సారించి, యూనిట్లను నెల కొల్పేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్డీఓ కాళిందిని, డీపీఓ విష్ణువర్ధన్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ తిరుపతయ్య పాల్గొన్నారు.

## నెల్లిబండ పాఠశాలలో ఎంపీపీ ఆకస్మిక తనిఖీ



నకిరేకల్ : నెల్లిబండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినితో పుస్తకం చదివిస్తున్న ఎంపీపీ శ్రీదేవి

నకిరేకల్, జనవరి 2 : మండలంలోని నెల్లిబండ ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్నభోజనం అమలుతీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కాసేపు విద్యార్థులతో కలిసి సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల డ్రాపౌట్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆమె వెంట ఎంపీడీఓ దీన్‌దయాళ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న వారి ఆచూకీ లభ్యం

మిర్యాలగూడ, జనవరి 2: గత నెల 31న మిర్యాలగూడ రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన ఇద్దరి ఆచూకీ లభించినట్లు జీఆర్పీ ఎస్ఐ సాలకమ్మ, రైల్వే ఎస్ఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వారు వివరాలు వెల్లడించారు. అందులో ఒకరు శ్రీకాకుళం జిల్లా పోలంకి మండలం మబగాం గ్రామానికి చెందిన సత్తివాడ గోవిందరావు(23)గా.. మరొకరు పోలంకి మండలం తలసముద్రం గ్రామానికి చెందిన పోతల ఆదిలక్ష్మీ(36)గా గుర్తించినట్లు చెప్పారు. గోవిందరావు హార్వెస్టర్ డ్రైవర్‌గా పని చేస్తుండగా.. ఆదిలక్ష్మి తన భర్త ముకుందారావుతో కలిసి స్థానికంగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. గత నెల 29న ఉదయం వీరిద్దరూ తమ ఊరి నుంచి బయల్దేరి వచ్చినట్లు చెప్పారు. మంగళవారం మృతుల కుటుంబసభ్యులు వచ్చి మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో ఉన్న మృతదేహాలను గుర్తించగా పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ సాలకమ్మ తెలిపారు. వారి మృతికి కారణాలు ఇంకా తెలియరాలేదని పేర్కొన్నారు.

## మహిళ హత్య కేసులో నిందితుడికి రిమాండ్

త్రిపురారం, జనవరి 2: గత నెల 28న మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో జరిగిన ఉదయగిరి స్వాతి హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బాబుసాయిపేట గ్రామానికి చెందిన కొండమీది సైదులు కుమార్తె స్వాతి వివాహం ఏడు సంవత్సరాల క్రితం నిడమనూరు మండలం ఇండ్ల కోటయ్యగూడెం గ్రామానికి చెందిన ఉదయగిరి నారాయణతో చేశారు. స్వాతి తన భర్త వెంట కూలి పనులకు వెళ్లేది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన దోరేపల్లి శ్రీరాములుతో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. దాంతో మూడేండ్ల క్రితం స్వాతి తన పుట్టింటికి వచ్చి తల్లిదండ్రులతో కలిసి ఉంటోంది. అయినప్పటికీ శ్రీరాములుతో వివాహేతర సంబంధాన్ని కొనసాగించింది. ఈ విషయం శ్రీరాములు భార్యకు తెలియడంతో ఆమె పెద్ద మనుషులను ఆశ్రయించింది. పెద్ద మనుషులు స్వాతిని పిలిపించి అడిగితే తన బండారం బయట పడుతుందని భయపడిన శ్రీరాములు ఆమెను అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. గత నెల 28న రాత్రి బాబుసాయిపేట గ్రామానికి వచ్చిన నిందితుడు మేకల కొట్టంలో పడుకున్న స్వాతితో మాట్లాడాలని చెప్పి వారి ఇంటి దగ్గర ఉన్న ఖాళీ స్థలం వద్దకు తీసుకెళ్లి గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం ఆమె మృతదేహాన్ని మేకల కొట్టంలోకి తీసుకొచ్చి మంచంపై పడుకోబెట్టి పరారయ్యాడు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు శ్రీరాములును అదుపులోకి తీసుకొని విచారించగా తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. దాంతో అతడిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. కేసును ఛేదించిన సీఐ గాంధీనాయక్‌ను డీఎస్పీ అభినందించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



బహుమతులు అందిస్తున్న క్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ రాయపూడి భవాని

మిర్యాలగూడటౌన్, జనవరి 2: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని వాసవి, వనిత, కుసుమాంబ క్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ రాయపూడి భవాని అన్నారు. పట్టణంలోని బోటింగ్‌పార్కులో మంగళవారం జరిగిన క్లబ్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం క్లబ్ సభ్యులకు వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు. అనంతరం ఉమామహేశ్వ రాలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తిరునగరు పద్మ, భోనగిరి లావణ్య, గుండా లక్ష్మి, కొప్పోలు రమాదేవి, గంధం లీలారాణి, తల్లం పుష్ప, కొండూరు ఇందిర, సిమ్మి, వి.పద్మ పాల్గొన్నారు.